# రైల్వేల్లో ఉద్యోగాల కోతలు - మోడీ ప్రభుత్వ కార్పొరేట్ కుట్ర

**- యువత భవిష్యత్తును నాశనం చేస్తూ రైల్వేలను ప్రైవేటీకరణ దిశగా నెట్టివేత**
**- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రైల్ నిలయం వద్ద నిరసన ధర్నా**
**- రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేత**




ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ : భారత రైల్వే బోర్డు ప్రకటించిన మ్యాన్ పవర్ రేష్నలైజేషన్ 2026-27" పేరుతో 2 శాతం పోస్టుల తగ్గింపు నిర్ణయం దేశ యువతపై నేరుగా చేసిన దాడి అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ తీవ్రంగా ఆరోపించింది. రైల్వేలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించింది. రైల్వే బోర్డు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపు మేరకు సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం వద్ద ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు ఏఐవైఎఫ్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, భారత రైల్వేల్లో మొత్తం 14,80,455 పోస్టులు ఉండగా ప్రస్తుతం సుమారు 10 లక్షల మంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే 3 నుంచి 4 లక్షల ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా మరోవైపు 2 శాతం పోస్టుల తగ్గింపు పేరుతో 29,608 ఉద్యోగాలను తగ్గించడం స్పష్టమైన ఉద్యోగ వ్యతిరేక విధానమని విమర్శించారు. "రేషనలైజేషన్" పేరుతో ఉద్యోగాల నిర్మూలన, కొత్త నియామకాలను నిలిపివేయడం, ప్రభుత్వ ఉద్యోగాలను క్రమంగా తగ్గించి కార్పొరేట్ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు మార్గం సుగమం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. ఇది సంస్కరణ కాదని, ప్రైవేటీకరణ కుట్రలో భాగమని పేర్కొన్నారు. రైల్వే శాఖలో ఇప్పటికే లోకో పైలట్లు, మెయింటెనెన్స్ సిబ్బంది, సిగ్నలింగ్ సిబ్బంది, టెక్నికల్ వర్కర్లు తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తున్నారని తెలిపారు. తక్కువ సిబ్బంది కారణంగా భద్రతాపరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగాల కోతలు విధించడం యువతను మోసం చేయడమేనని వారు విమర్శించారు. ఇదేనా యువతకు ఇచ్చిన హామీ ఇదేనా అభివృద్ధి ఇదేనా నూతన భారత్ అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆర్ఆర్బీ ఎన్టీపీసీ, గ్రూప్-డి, జూనియర్ ఇంజనీర్, టెక్నీషియన్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, 2 శాతం పోస్టుల తగ్గింపు నిర్ణయాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్ఆర్బీ ఫలితాలను విడుదల చేయాలని, కాంట్రాక్టు విధానాన్ని నిలిపివేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని, రైల్వేలను ప్రైవేటీకరణ నుంచి రక్షించాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో యువతను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి పేరబోయిన మహేందర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేమ వ్యవహారమే హత్యకు కారణం : అదనపు డీసీపీ నర్సయ్య

**నిందితులను గుర్తించాం.. కొందరిని అదుపులోకి తీసుకున్నాం**





ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ : సికింద్రాబాద్‌లో సంచలనం సృష్టించిన అఖిల్ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు ప్రధాన కారణంగా ప్రాథమిక విచారణలో తేలిందని సికింద్రాబాద్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య వెల్లడించారు. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు తెలిపారు. కొంతమంది నిందితులను అదుపులోకి తీసుకున్నామని, మరికొందరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇది పరువు హత్య కాదని, ఈ ఘటనలో సుపారీ గ్యాంగ్ ప్రమేయం లేనట్లు ప్రస్తుతం తెలిసిందన్నారు. పూర్తి వివరాలను త్వరలోనే మీడియాకు వెల్లడిస్తామని డీసీపీ తెలిపారు. ఇక హత్యకు గురైన అఖిల్ తండ్రి శ్రీనివాస్‌తో పాటు బంధువులు, మిత్రులు పెద్ద ఎత్తున నిందితుల ఇంటి వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. తమ కుమారుడిని దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. "మా బిడ్డ ప్రాణం తీసిన నిందితులు దర్జాగా ఇంట్లో ఏసీల్లో కూర్చున్నారు. బీటెక్ చదువుతున్న మా కుమారుడి ప్రాణాన్ని ఎవరు తిరిగి తీసుకొస్తారు?" అంటూ అఖిల్ కుటుంబ సభ్యులు, బంధువులు పోలీసులను ప్రశ్నించారు. తమకు న్యాయం జరిగే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. దాదాపు రెండు గంటల పాటు ఉద్రిక్త పరిస్థితులు కొనసాగగా, నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తి లేదని డీసీపీ హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ఈ హత్య ఘటనలో ఐదుగురు పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. దీని వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారన్నది విచారణలో తేలుతుందని చెప్పారు. ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని, త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు.

## విశ్వవిద్యాలయాల వికలాంగుల ఫోరం కమిటీ ఏర్పాటు

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో విశ్వవిద్యాలయాల వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరుకు నాగభూషణం కొల్లి నాగేశ్వరరావు పాల్గొని నియామక పత్రాలు అందజేశారు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో విద్యా ఉద్యోగం ఉపాధి అంశాల పైన కార్యచరణ తీసుకొని కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ ఎన్ అశోక్ ప్రధాన కార్యదర్శి పల్స ఆంజనేయులు గౌడ్ ఉ పాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ బండి శ్రీనివాస్ శశికళ కుర్షిత్ కోశాధికారి బుచ్చి రాములు సాంస్కృతిక కార్యదర్శి ఉపేందర్ కుంట వెంకట్ సహాయ కార్యదర్శులు నాగేశ్వర్ రేణుక ఇంద్ర కవిత వేణుగోపాల్ రెడ్డి సభ్యులు రామకృష్ణ సత్యనారాయణ శ్రీశైలం అరవింద్ సైదులు వంశరాజ్ రామచందర్ వేణు చింతలూరి ధనమ్మ మల్లేష్ శ్రీను పద్మ అరుణ మాధవి ఇందిర సమీరా భాస్కర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ అశోక్ మాట్లాడుతూ దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా విద్యా ఉద్యోగం ఉపాధి అంశాలు వికలాంగులకు అన్ని అవకాశాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వికలాంగులకు విశ్వవిద్యాలయాల్లో అన్ని అవకాశాలు ఇవ్వాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి సభ్యులు దివ్యాంగ విద్యార్థులు దివ్యాంగులు దివ్యాంగ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పరిశీలన

**- క్షేత్రస్థాయిలో సుంకు రామచందర్ పర్యటన**

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



నియోజకవర్గాల వ్యాప్తంగా సాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సుంకు రామచందర్ శుక్రవారం పర్యటించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, మ్యాపింగ్ జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడి ప్రక్రియలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న ఆయన, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నేత సుంకు రామచందర్ పేర్కొన్నారు.

### తమిళనాడు తరహాలో తెలంగాణలో

# రాజకీయ సునామీ సృష్టించి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

**- ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ RPI (భీమ్ రావ్ అంబేద్కర్)పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**



ఏ ఎం న్యూస్, ఓయూ: తమిళనాడు తరహాలో తెలంగాణలో రాజకీయ సునామిని సృష్టించి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని గత ప్రభుత్వం నిరుద్యోగులకు పెంచిన 46 సంవత్సరాల వయసు పెంచి ఉద్యోగాలు ప్రకటించాలని RPI(భీమ్ రావ్ అంబేద్కర్)పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు నిరుద్యోగ జేఏసీ నాయకులు తెలంగాణ జనార్ధన్ ఆస్మా కాశీనాథ్ రాము చంద్రశేఖర్ ఉపేందర్లతో కలిసి ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుద్యోగులకు ఉద్యోగ వయసు 34 సంవత్సరాలు మాత్రమే ఉందని పక్క ఉన్న ఆంధ్రప్రదేశ్లో 44 సంవత్సరాలు గరిష్ట వయసు అని గత ప్రభుత్వం 46 సంవత్సరాల వయసు పెంచుతూ ఇచ్చిన జీవోను వెంటనే అమలు చేస్తూ జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని లేకపోతే నిరుద్యోగులతో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ హెచ్చరించారు ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాయకులు జనార్ధన్ ఆస్మా కాశీనాథ్ రాము చంద్రశేఖర్ ఉపేందర్ మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను వాడుకొని వదిలేసినట్లే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగుల పోరాటంతో అధికారంలోకి వచ్చి వారిని నట్టేట ముంచిందని ప్రతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి నెలకు 2500 ఐదు లక్షల విద్యార్థి భరోసా కార్డు మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇలా విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేశారని వారికి తెలంగాణలో రాజకీయ సమాధి కట్టి తమిళనాడు తరహాలో నిజాయితీపరుడైన విద్యావంతుడు తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ నేతృత్వంలో ఆర్పిఎఫ్ పార్టీని తెలంగాణలో బలోపేతం చేసి రాజకీయ విప్లవాన్ని సృష్టిస్తామని వారు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య ఎస్టీ విభాగ అధ్యక్షులు కైలాష్ నాయక్ పాల్గొన్నారు.

# హియ్య (డైన్ మండి) ఘనంగా ప్రారంభించిన మంచు మనోజ్‌తో పాటు ఎమ్మెల్యే గాంధీ




ఏఎం న్యూస్ / హైదరాబాద్ : మండి అనేది ఒక ప్రసిద్ధ సాంప్రదాయ వంటకం. ఈ వంటకం యేమేన్ లోని హాడ్రామోట్ ప్రాంతం నుండి పుట్టింది. ఇందులో ప్రధానంగా మాంసం (చికెన్, మటన్) బాస్మతి బి అని ఉపయోగిస్తారు. దీనికి ప్రత్యేకమైన మసాలా దినుసులు (హవాయిజ్) రుచిని ఇస్తాయి. అటువంటి ప్రత్యేకమైన మండి ని మాంసాహార ప్రియుల కోసం నిర్వాహకులు గౌతమి, గౌతమ్, విక్కీ కూకట్పల్లి నుండి మియాపూర్ వెళ్లే రోడ్‌లో నిజాంపేట్ చౌరస్తా వద్ద ఉన్న జిపిఆర్ మల్టీప్లెక్స్ మొదటి అంతస్తులో సినీ హీరో మంచు మనోజ్ ముఖ్య అతిథిగా, మరో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీని ఆహ్వా నించి, వారిచే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హియా మండికి వచ్చి ఇక్కడ ఉన్న ప్రత్యేక రుచులను ఆస్వాదించాలని కోరారు ఈ కార్యక్రమానికి కార్యక్రమ నిర్వాహకుల పిలుపుమేరకు యాంకర్ సుమ హాజరయ్యారు. ఈసందర్భంగా మండి యజమానురాలైన గౌతమి మాట్లాడుతూ ప్రొఫెషనల్ కుక్ లను నియమించామని అన్నారు. మేము పిలువగానే మా హియ్య మండి ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. మండి మరో యాజమాని గౌతమ్ మాట్లాడుతూ ఫ్యామిలీతో వచ్చి సరదాగా కబుర్లు చెప్పుకొని మండి తినే అంత స్పేస్ మేము ఏర్పాటు చేశామని అన్నారు. మరో యాజమాని విక్కీ మాట్లాడుతూ కార్ పార్కింగ్‌కి సరైన ప్లేస్ ఉందని, మాంసాహార ప్రియుల కోసం మా దగ్గర వెరైటీలు లభిస్తాయని అన్నారు. మండి ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన మంచు మనోజ్ ను చూడ డానికి మంచు అభిమానులు, స్థానికులు ముందు ముందుకు వెళ్లి తోపులాట చేసుకొని కలిసిన దృశ్యం ఏ ఎం న్యూస్ రిపోర్టర్‌కి కనపడింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తన వంతు పాత్ర పోషించారు హర్ష. నిర్వాహకులు అందరూ మాట్లా డుతూ మాంసాహార ప్రియులు కచ్చితంగా హియ్య (డైన్ మండి) కు వచ్చి రుచులను ఆస్వాదించి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు

**– గాంధీభవన్‌లో జరిపిన ఎన్‌ఎస్‌యుఐ నాయకులు..**



ఏ ఎం న్యూస్, నాంపల్లి: తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని గాంధీ భవన్‌లో తెలంగాణ రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమా నులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నె జీవన్ (నేషనల్ కోఆర్డినేటర్) కుందన్ యాదవ్ (తెలంగాణ ఎన్‌ఎస్‌యుఐ నాయకులు) పాల్గొన్నారు. ప్రత్యేక కేకును తీసుకొచ్చి ఎన్‌ఎస్‌యుఐ నాయకుల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కట్ చేసి హుస్నాబాద్‌లో ఉన్న పొన్నం ప్రభాకర్‌కి వినిపించేలా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యువత ఉత్సాహంతో ఎన్ఎస్ యు ఐ నాయకుల సమక్షంలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**అధికారులతో కలిసి**

## శ్రీకృష్ణానగర్‌లో పర్యటించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




హైదరాబాదులో చినుకు పడితే చాలు వార్తలలో ఎక్కే ప్రాంతం శ్రీ కృష్ణా నగర్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న). అటువంటి శ్రీకృష్ణనగర్‌లో ఉన్న వరద ముంపు ప్రాంతాలను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణన్, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ లతో కలిసి శుక్రవారం పర్యటించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్‌యాదవ్. స్థానిక విషయాలను కాలనీవాసుల సమక్షంలో అధికారులకు వివరించి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. రాబోయే వర్షాకాలం దృష్టి పెట్టుకొని త్వరలో సమస్యకు పరిష్కారం లభించేలా మీ ప్రయత్నం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వివిధ హోదాల రాజకీయ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళ నాయకురాళ్ళు పాల్గొన్నారు. ఏది ఏమైనా వస్తుందా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీకృష్ణ నగర్ గురించి అసెంబ్లీలో అడుగుపెట్టిన మొదటి సారి ప్రస్తావించి, ఇప్పుడు అధికారులను త్వరితంగా పరిష్కరించాలని కోరిన విషయాన్ని స్వయంగా చూసిన స్థానిక ప్రజలు సంతోషపడ్డారు.

**శ్రీ ఆర్కే హాస్పిటల్,**

## చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఏ ఎం న్యూస్, ఓయూ:




బీబీనగర్ పట్టణంలోని భవిష్ దయాగ్నొస్టిక్ సెంటర్లో శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 138వ ఉచిత వైద్య శిబిరం బీబీనగర్ పట్టణంలోని భవిష్ దయాగ్నొస్టిక్ సెంటర్ నందు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు బీబీనగర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బిపి షుగర్ టెస్ట్ లు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం నందు డాక్టర్ చావా రాజ్ కుమార్ గారు జనరల్ ఫిజీషియన్ మరియు డాక్టర్ చావా అశ్లేష దంత వైద్య నిపుణులు ప్రజలకు మధ్య పరీక్షలు నిర్వహించి చేశారు.

**ఛలో పరేడ్ గ్రౌండ్స్ గోడ పత్రికను**

## ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

ఏ ఎం న్యూస్, ఓయూ:



మే 10వ తేదీన మన ప్రియతమ నేత, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచేస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులు రాముపర్మ ఆధ్వర్యంలో ఛలో పరేడ్ గ్రౌండ్స్ గోడ పత్రికను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను జాతికి అంకితం చేయనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభలో తెలంగాణ ప్రజలు, బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మోదీకి స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, వెంకటేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, అనిత, అనూష, సతీష్ రెడ్డి, కరుణాకర్, జాడి రమేష్ , దేవా, గోవర్ధన్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్ జోన్ పరిధిలో**

## ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహణ

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :




హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ జోన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ధూమపానం చేయడం మరియు అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మొత్తం 38 పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. జోన్ పరిధిలోని జీహెచ్ఎంసీ పార్కులు, స్మశాన వాటికలు, వైన్ షాపుల పరిసరాలు, జనావాసాలు లేని ప్రాంతాలు మరియు ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. డ్రైవ్‌లో భాగంగా గంజాయి సేవించిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న 28 మందిని గుర్తించి చర్యలు తీసుకున్నారు. బహిరంగంగా మద్యం సేవిస్తున్న 81 మందిపై కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి, ప్రజలకు అసౌకర్యం కలిగించే ఇటువంటి చర్యలను పునరావృతం చేయవద్దని హెచ్చరించారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో బహిరంగ మద్యపానం, ధూమపానం మరియు గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. హైదరాబాద్ సిటీ సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రక్షితా కృష్ణమూర్తి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ డ్రైవ్‌లో జోన్ పరిధిలోని ఏసీపీలు, ఎస్హెచ్ఓలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

